ముస్లిం కవిత్వం

# జగ్నేకీ రాత్

స్కైబాబ



నా మూసుకుపోయిన పగలు
రాత్రై విచ్చుకుంటుంది

పక్షులు రెక్కలు ముడుచుకునే వేళ
నేను రెక్కలు విచ్చుకుంటాను ఆకాశంలోకి..

జగ్‌నే కీ రాత్ !



ముస్లిం కవిత్వం

# జగ్‌నే కీ రాత్

## స్కైబాబ

(ఎస్.కె.యూసుఫ్ బాబ)

## నసల్

కితాబ్ ఘర్

# jagne ki raat

muslim poetry

selected poems

by

s k y b a b a

(s.k.yousuf baba)

december 2005

1426 hijri

cover paintings : m f hussain

letters : akber

design : ramana gv

composing :

chandni graphics

nasal

kitaab ghar - 3

for copies :

✧ samantara ✧ sahachara ✧ disha

✧ navodaya ✧ prajashakti ✧ telugu

✧ sky baba

kesharajupally, nalgonda dist. - 508002

telangana

skybaaba@gmail.com

http://skybaaba.blogspot.com

www.facebook.com/skybaaba

ph: 9885420027, 9440322361

kheemat : 60/-



## ఇన్తెసాబ్

హైదరాబాద్ రాజ్యంపై పోలీస్ యాక్షన్ పేర బలి చేసిన లక్షలమందికి–

దేశ విభజన హత్యాకాండకు బలైన లక్షలమందికి..

గుజరాత్ నరమేధంలో బలైన వేలమందికి–

బాబ్రీ మజీదు వంకన ఊచకోతకు గురైన వేలమందికి..

# షుక్రియా

పెద్ద కొడుగ్గా పుట్టి కవిత్వమంటూ, సభలంటూ తిరుగుతూ ఇంటిని పట్టించుకోక అప్పుల
పాల్జేసినా– నన్ను ప్రేమించే అమ్మీ–హాజీబేగం.. అబ్బా–గులాం మహ్మద్..
చెల్లెళ్లు–షరీఫా, సాలెహా, యాస్మీన్.. తమ్ముడు–షోనీ..
నిరాశా నిస్పృహలో నిరుత్సాహాలో నన్ను అతలాకుతలం చేసిన సందర్భాల్లో
నా వెన్నుతట్టి నన్ను కవిగా నిలబెట్టిన సుంకిరెడ్డి నారాయణరెడ్డి..
ఈ లోకంతో పొసగక నేనొంటరినై ముడుచుకుపోతుంటే ప్రేమించో అరిచో నాకు తోడుగా
నిలబడే ఒక్కగానొక్క జానీ దోస్త్– దుష్మన్ అన్నీ అయిన షాజహానా..
మహత్తర 'ముల్కి' రావడానికి తోడిచ్చిన దోస్తు వేముల ఎల్లయ్య..
అక్బర్, ఖాజా, గౌస్ మొహియుద్దీన్, అలీ, అన్వర్, ఇనాయతుల్లా, దిలావర్, మహబూబ్
బాషా, సయ్యద్ ఖుర్షీద్, యాకూబ్‌పాష.. తదితర ముస్లిం సాహితీ దోస్తులు..
పొనుగోటి జనార్దన్‌రావు, కత్తుల పరశురాములు, వెంకటేశం నా చిన్ననాటి దోస్తులు..
నోముల సత్యనారాయణ, అంబటి సురేంద్రరాజు
'నీలగిరి సాహితి' దోస్తులు.. 'గుంపు' సాహితీ దోస్తులు.. 'కైఫియత్' దోస్తులు..
శివసాగర్, కాసుల ప్రతాప్‌రెడ్డి, స్మైల్, సౌదా, పగడాల నాగేందర్
ఎండ్లూరి సుధాకర్, కె.శ్రీనివాస్, అఫ్సర్, ఓల్గా, హనీఫ్, యాకూబ్, ఎస్సెమ్ షఫియుద్దీన్,
గుడిపాటి, రమణ జీవి, ఖదీర్‌బాబు, సుజాతారెడ్డి..
ఎమ్ ఎఫ్ హుసేన్, ఫవాద్ తమ్కనత్..
అజ్ఞాత మిత్రులకు, ప్రేమికులకు– శత్రువులకు, ద్వేషించేవారికి..
దళిత సాహితీ దోస్తులు.. తెలంగాణ సాంస్కృతిక వేదిక దోస్తులు..
'మర్ఫా' ముస్లిం రిజర్వేషన్ మూవ్‌మెంట్ మిత్రులు..
సబ్‌కో షుక్రియా..



# రెహాల్

కన్నీటి దారాల్తో జీవన వస్త్రానికి మాసికలేస్తూ
తరాల చీకటి కమ్మేసిన గోషాలో
పాలిపోయిన చంద్రశిలా దేహంతో
అనుక్షణం
'బిస్మిల్లా ఇర్రహ్మా నిర్రహీమ్' అనే కదులుతుంది అమ్మీజాన్

మొహంపై వేలాడుతున్న నైరాశ్యాన్ని
'వజూ' నీళ్లతో పుక్కిలించి
తలనిండా చిరుగుల 'దుపట్టా' కప్పుకొని
నమాజ్ చదువుతున్నపుడు...

మెరుపు వెలిసిన అమ్మీ దోసిలిలో
రాలిన కన్నీటి తడిపై
ఏ దేవుడూ సాక్షాత్కరించడు
ఒక అపనమ్మకాల బొమికల గూడు ప్రతిబింబిస్తుంది

అస్తమయం వైపుకు మోకరిల్లి ప్రార్థిస్తూ
మా జిందగీల్లో సూర్యోదయమౌతుందనుకుంటుంది అమ్మీ

మాకోసం 'దువా' చేసి చేసి
అమ్మీ గొంతు తడారిపోతుందే తప్ప....

ముందు కూర్చున్న నీడ విస్తరించి
కటిక రాత్రై పరచుకుంటుందే తప్ప....
...................................... !

'తల్లి పాదాల వద్ద స్వర్గం ఉందంటారు'
మా అమ్మీ పాదాలకై వంగిన ప్రతిసారీ
చెమరిన నా చూపు
ఆమె పాదాల పగుళ్లలో చిక్కుకుని గిలగిలలాడుతుంది

అబ్బాజాన్ అసహాయత చెల్లిని ఎవడికో
రెండో పెళ్లాంగా అంటగడితే
ఆ చిట్టితల్లి కళ్లల్లో ఉబికిన కన్నీళ్ల మీద
వణికే దృశ్యమై తల్లడిల్లుతుంది అమ్మే

కాన్వెంట్‌కు బదులు కార్ఖానా కెళ్లే తమ్ముడు
సాయంత్రానికి కమిలిన దేహంతో అల్లుకుపోతే
పగిలిన లేత స్వప్నం గుచ్చుకొని విలవిల్లాడేదీ అమ్మే

కడుపులో మా భారాన్ని మోసి
కష్టాల మా బాధ్యతలు మోసి
కళ్ల గుమ్మానికి కట్టిన పరదాల వెనక పాతివ్రత్యాన్ని మోసి
తన కనుబొమ్మల నెలవంకల మీద
చీకటి రాశుల్ని మోస్తున్న అమ్మ
చివరకు ఖురాన్‌ను మోసే 'రెహల్'లా మిగిలిపోవలసిందేనా ?

*04.08.1995; 14.08.95 'సాహితి' ఆంధ్రభూమి*
*'బహువచనం' దళిత బహుజన కవిత్వం, 'జిహాద్'*



# హిజాబ్

ఏదీ
'సెహెరా' కప్పి
నీ కప్పగించిన అందం ?

పువ్వులు రాల్చుకునీ రాల్చుకునీ
నన్ను కాడగా మిగిల్చావు
ఇంకా ఏం మిగిలిందని
ఈ కంకాళంపై కారుమబ్బు కప్పి నడిపిస్తున్నావు ?
ఆత్మీయంగా ఓ సారి కదిల్చి చూడు !
ఒళ్లంతా కళ్లై
జలజలా రాలేవి రక్తం చుక్కలు !

హృదయానికి ఊపిరాడటం లేదు
ఈ ఉదయాల్లో నాకెందుకీ చీకటి వేషం ?

పర్దాలు.. బుర్ఖాలు.. సెహ్‌రాలు..
నా ఉనికిపై.. నా వ్యక్తిత్వంపై పరచుకొని
పహరా కాస్తున్నాయి

తరతరాల
నా అంతరాంతరాల

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=248